# బి.ఎస్. రాములు

# గెలుచుకున్న జీవితం

తాత్విక, సామాజిక, రాజకీయ కథలు



79 వ పుస్తకం

ప్రచురణ
విశాలసాహిత్య
అకాడమీ

# గెలుచుకున్న జీవితం

## తాత్విక, సామాజిక, రాజకీయ కథలు

బి.ఎస్. రాములు

Geluchukunna Jeevitham (Telugu Short Stories)
B.S. Ramulu

201, Sulekha Golden Towers
2-2-186/53/5, Rama Krishna Nagar
Bagh Amberpet, Hyderabad - 500 013

Ph. 8331966987
e-mail : bsramulu@gmail.com
google search : bsramulu

First Edition : 2014
Pages: 224
Cover Design : Ankush Graphics
Printed at: Karshak Art Printers, Ph.: 040-27618261

Publishers & Distributors:
Vishala Sahithya Academy
201, Sulekha Golden Towers
2-2-186/53/5, Rama Krishna Nagar
Bagh Amberpet, Hyderabad - 500 013
Ph. 08331966987

70 gsm Popular Edition: 120/-

80 gsm Library Edition Rs. 150/-

## విషయ సూచిక


| | |
|---|---|
| **ముందుమాటలు** | **5** |
| **మనసువిప్పి మాటాడుకుందాం** | **11** |
| 1. చుట్టరికం | 21 |
| 2. రాత్రి పూలు | 29 |
| 3. గెలుచుకున్న జీవితం | 33 |
| 4. సంబంధాలు | 50 |
| 5. సహ జీవనం | 61 |
| 6. రియల్ ఎస్టేట్ | 71 |
| 7. సదువు | 89 |
| 8. బందీ | 110 |
| 9. వేపచెట్టు | 122 |
| 10. కామన్‌వెల్త్ | 133 |
| 11. విడాకులయ్యాక మొదటి భర్త మంచితనం | 149 |
| 12. తల్లిపాలు | 156 |
| 13. చేయూత | 171 |
| 14. రాజు రాజగురువు | 183 |
| 15. రాజకీయం | 193 |
| 16. వాళ్ళు గెలుచుకున్న జీవితాలు | 201 |

# 1

# చుట్టరికం

"ఏందే కోడలా? పొద్దాలే (పొద్దున్నే) ఎటో వురుకుతున్నవ్" ఆప్యాయంగా పలకరిస్తూ, నిర్మలకేసి ఆశ్చర్యంగా చూసింది గంగత్త. 'పొల్ల ఏడాదిలో ఎంత ఎదిగిపోయిందీ!' ఆమె కళ్లల్లో ఏదో తృప్తి తళుక్కుమంది.

పదవ తరగతి ఫైనల్ పరీక్షలకు ప్రిపరేషన్ హాలిడేస్ ఇవ్వడంతో రోజులాగే నీరజ ఇంటికి చదువుకోవడానికి పోతున్నదల్లా అలాగే నిలబడిపోయింది నిర్మల. గంగత్తను చూసి పలకరింపుగా నవ్వి వినయంగా తలవంచుకుంది.

నిర్మలకి గంగత్త అక్క కొడుకే అయిన మేనబావ గంగాధర్‌తో పెళ్లి ఖాయం అని ఆ పల్లెల్లో వాళ్లనుకుంటున్నారు. ఈ పెళ్లితో మూడు తరాల తర్వాతైనా మళ్లీ పాత రక్త సంబంధాలు కలుస్తాయని వాళ్లు ఆశపడుతున్నారు. అందుకే క్రితంసారి వచ్చినపుడు నిర్మల కన్పించకపోయేసరికి ఎంతో యిదైపోయింది గంగత్త. ఆ విషయం తల్లి భూదేవి ద్వారా విన్నది నిర్మల.

"అమ్మా! గంగత్తచ్చిందే"

మార్చి ఎండలు అప్పుడే ముదురుతున్నాయి. చిక్కుడు పాదులు ఎండిపోతున్నాయి. పందిరినుండి పెంకుటిల్లుపై దాకా పాకిన చిక్కుడు తీగనుండి ఎండిన కాయలను తెంపుతున్నది భూదేవి. ఎండిన తీగల్లోంచి తలతిప్పి గంగవ్వకేసి చూసింది. ఎండిపోతున్న చిక్కుడు తీగ మెడకు గీరుకుపోయింది. బాగామంటమండుతున్నది. తనలో తానే గొణుక్కుంది బాధగా...

"ఎప్పుడొచ్చినవో వదినే.... అందరు మంచిగున్నరా...?" అంటూ చిక్కుడు తీగలను తప్పించుకొంటూ స్టూలు మీంచి మెల్లగా దిగుతూ గంగవ్వను పలకరించింది భూదేవి.

గంగమ్మది జగిత్యాలకు తూర్పు దిక్కున నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పల్లె. వ్యవసాయ కుటుంబం. చిల్లరకు నగదు అవసరమైనప్పుడల్లా ఇంట్లో ఉన్న దినుసులు తీసుకొని జగిత్యాల అంగట్లో అమ్మడానికి వస్తుంది. తన సద్ది తానే తెచ్చుకుంటుంది.

తన ఆలోచనలోపడి కాళ్లకు నీళ్లివ్వడమే మరిచిపోయింది నిర్మల.

గంగవ్వకు అది అలవాటైన యిల్లే. సొంతిల్లులాగే గబగబా బావికేసి నడిచింది గంగత్త. గంగత్తకు కాళ్లు కడుక్కోడానికి ఇంటికి రాగానే చెంబుతో నీళ్లు ఇవ్వాలని నిర్మలకు గుర్తొచ్చి చెంబుతో నీళ్లు తీసుకొని పరుగున గంగత్త కెదురొచ్చింది. గంగవ్వ ముహం సంతోషంతో విప్పారింది. చెంబు తీసుకుని బావికేసి నడిచింది గంగవ్వ. ఆమె శరీరమంతా చీరపైనా బస్సు ప్రయాణంతో పారిన ఎర్రదుమ్ము నిండా పేరుకుని వుంది. సిగనించి వెంట్రుకలూడి గాలికి అక్కిరిబిక్కిరిగా ఎగురుతున్నాయి. కాళ్లు చేతులు ముహం, నడుం కడుక్కుంటూ సగం స్నానంలా చేసేసింది గంగవ్వ.

చిక్కుళ్లని ఓ చాట్లోపోసి నెత్తి గోర్లకొట్టుకుంది భూదేవి.

కుశల ప్రశ్నలయ్యాక వార్షిక పరీక్షల స్టడీ కోసం నీరజ యింటికి బయల్దేర బోయింది నిర్మల. ఎందుకో తటపటాయించింది. గంగత్త ఈ యింటికి రాక మూన్నెల్లు అయిపోయింది. పదిహేను రోజులకోసారైనా ఈవూరు రాకుండా పోదుగానీ తమ యింటికి రాదు గంగత్త. ఎప్పుడో సంక్రాంతి పండుగముందు యిలాగే వచ్చి పోయింది. అప్పుడు హాఫ్ ఇయర్లీ పరీక్షలుండటంవల్ల కలవలేక పోయింది. గంగత్తకూడా అలా వచ్చి యిలా తాను తెచ్చుకున్న సద్ది తినేసి చిటికెలో వెళ్లిపోతుంది. ఈ కాస్తదానికి వెళ్లిపోతే మంచిగుండదని అలా కూర్చుండిపోయింది నిర్మల.

నిర్మలకు అసహనంగా వుంది. ఇప్పటికే స్టడీకోసం గంటలేటయింది. ఏం చేయాలో పాలుపోక చిక్కుళ్లు నారలు తీస్తోంది నిర్మల.

చీరకొంగును మరోసారి గట్టిగా దులిపి ఒళ్లంతా తుడుచుకుంది గంగవ్వ. వెంట తెచ్చుకున్న సద్దిమూట విప్పింది. పండు మిరపకాయతో నూరిన

చింతపండు తొక్కు ఎర్రగా మెరుస్తోంది. నిర్మలకు నోట్లో నీళ్లూరాయి. అదే సద్ది గిన్నెలో అన్నం కలుపుకోబోయింది గంగవ్వ.

నిర్మల దబ్బున లేచి మంచినీళ్ల చెంబూ, ప్లేటూ పట్టుకొచ్చింది. కోడలు పిల్లంటే యింత అణకువగా ఉండాలన్నట్టు ఆప్యాయంగా సొంతకూతుర్ని చూసినట్లు చూసింది గంగవ్వ. ప్లేట్లో అన్నం కలుపుకుంటూ అడిగింది గంగవ్వ.

"ఇంకా వంట మొదలు వెట్టినట్టులేదు గదనో"

"ఇది ఇంత సల్దివుంటే సల్లవడ్డది. అలుకు పూతలయ్యేసరికి గీయాల్లాయె"

"అంగట్లకు ఏవో యిన్ని మిరపకాయలు దెచ్చిన్నో ! బొత్తిలకు చిల్లరకులేవాయె"

"గింతజెల్ది మిరప ఏరుడు అయిపోయిందా?" మాటవరసకు అడిగింది భూదేవి.

"యాడనో? యిప్పుడేనా? ఏదో యింత చిల్లరకు గావాలని మొదటి ఏరుడు కాయలు రెండు సంచులు ఏసుకచ్చిన అంగడికి !"

"ఇక్కడికి తెస్తే మనిషికిన్ని తీసుకుందురుగదనో..." తెస్తే తాను కొన్ని తీసుకుందామనుకుంది భూదేవి. ఇరుగు పొరుగుకు అలా యిప్పిస్తే అదో తృప్తి.

"అందరు ఉద్దెరపెడుతరు. నిరుడు నూర్రూపాలదాక ఎటు లెక్కకు రాకపోయె కాలవడి !" అన్నం తింటూ తన ధోరణిలో అంది గంగవ్వ.

ఆ మాటతో భూదేవి మనసు కలుక్కుమంది. ఎలాంటి బతుకు ఎలా అయిపోయింది. ఎంతెంత మాటలు పడాల్సివస్తోంది. కళ్లొత్తుకుంది భూదేవి. ఆ విషయం గంగవ్వ గమనించినట్టు లేదు.

పూర్వం ఆ యిల్లు గంగవ్వ వంటి చుట్టాల్తో నిత్యం కళకళలాడిందే. చుట్టూ నాలుగైదు పల్లెల్నించి రోజూ ఎవరో ఒకరు దిగేవారు. అప్పుడు యింత మంచిరోడ్డు లేదు. కంకరంతా కొట్టుకుపోయి వాననీళ్లు రోడ్డుమీద పారి యిసుకపెట్టేది. రోడ్డంతా కయ్యలు కోసి సైకిల్ నడవడమే కష్టంగా ఉండేది. రెండు మూడు రోజులకోసారైనా బొటనవేళ్లకు పొట్రాయితాకి

నొప్పులయ్యేవి. అలాంటి రోడ్డుమీద రోజు యింటికి ఎడ్లబండ్లల్లో వచ్చేవాళ్లు. ఆ కంకరాళ్ళమీద ఎడ్లబండి చప్పుడు అల్లంత దూరాన్నుంచి వినబడేది. బండి చప్పుడు వినపడితేసరి... పాలు తాగే నిర్మల తన ఒడిలోంచి చెంగున గెంతి వాకిట్లోకి ఉరుక్కుంటూ వచ్చేది. ఆ ఎడ్లని అంబ! అంబ! అంటూ కేరింతల్తో చప్పట్లు కొట్టేది. అదంతా నిర్మల పాలు మరవడంతోనే మరిచి పోయినట్టయింది. ఆయన యాల్ల పొద్దుగాల పోవడంతో అన్నీపోయినయి. ఎవరి బతుకులు వారివైనయి. ఆయన పోయేనాటికి నిర్మల యింకా బడికైనా పోలేదు.

ఆయన ఉన్నప్పుడే పెద్ద కూతురు ఈశ్వరిని ఆ పల్లెటూరికిమ్మన్నారు వాళ్లు. పెట్టుపోతలకాడ వుత్తుత్తగనే మాటమీద మాట పెరిగి మేన సంబంధం ఎత్తిపోయింది. దాంతో చుట్టాలరాక బాగా తగ్గిపోయింది. తమయింటి పిల్లను కొడుక్కయినా చేసుకుంటారేమోననే ఆశవున్నవాళ్లు మాత్రం కొందరు వస్తూ వుండేవాళ్లు. తనకు కూడా అలా తమ పల్లెలతో తిరిగి రక్త సంబంధం కలుపుకోవాలనే వుండేది. కాని తన కొడుకు పట్నంలో చదువులకని పోయి అక్కడే పిల్లను వెతుక్కున్నాడు. ఆ పెళ్లికి తామే కొత్తచుట్టాల్లా పోవాల్సివచ్చింది. ఆ పెళ్లితో పల్లెల్తో తల్లి పేగు సంబంధం తెగిపోయినట్టయింది.

భూదేవి, గంగత్తా యింకా ఏదేదో – పెళ్లి గురించే మాట్లాడుతున్నారు. పెళ్లంటే సిగ్గుపడి తుర్రున పరిగెత్తాల్సిన వయసులో నిర్మల అలానే భయంతో నిలబడిపోవాల్సి వచ్చింది. ఎందుకూ పనికిరాని అన్నయ్యని గూర్చి వాళ్లిద్దరూ చెరో రాయివేస్తున్నారు. అదంతా వింటుంటే తన చదువు ఆగిపోవాల్సిందేనా... అని నిర్మలకు దుఃఖం వస్తోంది.

తన అన్నయ్యే మంచివాడయితే తమబతుకిలా వుండేదా? అన్నయ్య మంచివాడైతే టెన్త్ రిజల్ట్ వచ్చినంకైనా నీరజలా తానూ కాలేజీ కెళ్లగలనని ఎంతో ధైర్యంగావుండేది. అసలు అన్నయ్యే మంచి వాడైతే యిదంతా ఎందుకు? అక్కడే హైదరాబాద్‌లో అన్నయ్య దగ్గరే అందరం వుండేవాళ్లంకదా?

కొడుకు పెండ్లయి దూరమైన్నుంచి నడుస్తున్న కాలానికి, మారుతున్న సంబంధాలకు సాక్షీభూతంగా వుంటోంది భూదేవి. మునుపటి ప్రేమలు,

ఆప్యాయతల స్థానే యిలా వ్యవహార సరళి ఏర్పడిపోయింది. ఎక్కడా వీలుకాకపోతే సామాను పెట్టుకోవటానికో... పడుకోవడానికో పాత చుట్టరికాన్ని ఆసరా చేసుకుని ఇక్కడికివస్తుంటరు.

వాళ్లు వస్తే భూదేవి పొమ్మనదు. రాకపోతే రమ్మనదు. పోతున్నామంటే మంచిది అంటది తప్ప మళ్లీ రమ్మనదు. ఆ పల్లెలకు వెళ్లే పని సామాన్యంగా రాదు. వాళ్ళ పెళ్లిళ్లకూ పోవడం లేదు. చావులకు కబురే అందడం లేదు. ప్రతి యిల్లూ ఎంతోమారిపోయింది. ఆ పల్లెల్లో కొత్త కోడళ్లు... అల్లుళ్లు... వాళ్లకు పిల్లలు... వేరు పడడాలు... కొత్త కాపురాలు... ఎక్కడివాళ్లక్కడ రెక్కలొచ్చి పక్షుల్లా పొట్ట చేతపట్టుకొని ఎక్కడెక్కడికో పోతున్నారు. ఒక్కో కుటుంబం నాలుగైదు కుటుంబాలై పోయినయి. భూదేవిని పిలిచేవాళ్లే ఎవరి మీదో ఆధారపడి బతుకుతున్న వాళ్లయ్యాక వాళ్లు రమ్మని పిలిచినా ఎవరింటికని పోవుడు? కొట్లాడిందిలేదు, దూరం చేసుకున్నదీ లేదు. అందరూ అదేందోగానీ కాలంతోపాటు దూరమయిన్రు.

తమ కుటుంబం చితికి పోవడంవల్లనే ఇట్ల జరిగిందని భూదేవి మనస్సు కలుక్కుమంటుంది. ఆనాటి తమ చుట్టరికాలు రోజు రోజుకు కుదించుకుపోయి ఈనాటికి తల్లీ కూతుళ్లుగా మిగిలిపోవడానికి మరేదికారణం... కన్నకొడుకే తనకు కాకుండాపోయిండు... కడమవాళ్లని అనుకుంటే మాత్రం ఏమొస్తది... అంతా తన తలరాత. కాకపోతే గంగువదినెను ఏదో యింట్లో యెళ్లక నాలుగుసార్లు తిప్పించినందుకే తనయింట్లో కొచ్చి తన మొహంమీదే యింతమాటనగలదా?... ఏమో యింకెన్ని వినాలని రాసిపెట్టివుందో భూదేవి కళ్లలోకి నీరచ్చింది.

పాపం గంగవ్వ ఏదో రొటీన్‌గానే అన్నట్టుంది. అసలు యివేవీ ఆలోచించే తీరికే లేనట్టుగావుంది. తాను మిరపకాయల బస్తాలు పెట్టినచోటికి వెళ్లాలని తొందరగా వుంది కాబోలు. గబగబా తింటోంది. ముద్ద దిగక ఎక్కిళ్లు వస్తుంటే ఓ గుక్కెడు మంచినీళ్లు తాగి మళ్లీ అదే తొందర. చిక్కుళ్ల నారలు తీస్తున్న నిర్మలకేసి సాభిప్రాయంగా చూస్తూ, అన్నం తింటున్నంత స్పీడుగానే భూదేవిని అడిగింది గంగవ్వ.

"ఇది పెద్దదై (రజస్వలై) మొన్నటి శివరాత్రికి మూడేండ్లు అయిపాయె. ఈ ఉగాది లగ్గాలల్లనన్న మూర్తాలు చూసుకుంటరా లేదో?"

గంగవ్వ కళ్లల్లోకి చూడలేక తలతిప్పుకొంది భూదేవి.

"నాకిప్పుడేమద్దు లగ్గం. నేను నీరజ యింటికి పోత" అంటూ లేవబోయింది నిర్మల.

"ససరాదేపిల్ల... ఏంజేత్తవే మరి?" అంది గంగవ్వ.

"సదువుకుంట" నిర్మల నేల చూపులు చూస్తూ అంది.

"సదువుకున్న కాడికి సాలదా? మనయిండ్లల్ల పదో తరగతిదాక ఎవలు సదివిన్రే? యింకెందుకే ఆడిపోరివి? మీవదినె తీరు నౌకరి జేత్తవా ఏందే?"

నిర్మల పలక్కుండా తల్లికేసిచూసింది. భూదేవికికూడా పెళ్లి చేయాలనే వుంది. కాని తన చేతిలో ఏమీలేదని నిరాశ. కట్నకానుకలు, పెళ్లి ఖర్చులు ఏవైనా తనతో కానిపని. కొడుకు పట్నంపోయి ఎవరినీ పట్టించుకోడు. అదేమాట గుర్తు చేసింది భూదేవి. 'కనీసం మూడు తులాల బంగారం అయినా పెట్టకపోతే పెండ్లి ఎట్లయితది. ఎక్కడికెల్లి తేవాలె' మనసులో అనుకుని నిర్వేదంగా అంది భూదేవి.

"నాచేతిల ఏముందో వదినే? యాళ్ల పొద్దుగాల ఆయనదారి ఆయన చూసుకొనె. నాబతుకు ఇట్లాయె. ఉన్నొక్క కొడుకు పట్నంల పడిసచ్చె. వానికే గివన్ని పట్టివుంటే గీ బతుకు గిట్లెందుకుండు?"

"గట్ల అనుకుంట కూసుంటే అయితాదో? ఇల్లో, తలమో ఏదో ఒకటి అమ్మనిదైతే కుదుర్తదా ? మా అక్క ఎగిర్తపడ్తంది. వాడేమో రోజు రోజుకు పంచాదులనుకుంట, సంగాలు అనుకుంట పని దిక్కులేనోల్లను నలుగుర్ని యెంబడేసుకొని ఊర్లు దిరుగుతాండు. అందరి దోస్తాని చేస్తాండు. పోరడు యేగి అయ్యేట్టున్నడు. జెల్ది మెడకో లొటారం గడ్తెనన్న యింట్లవడి సత్తడని అక్క ఎగిర్త పడ్తాంది. దీంతోనన్న మల్లా మన సంబంధం కలుస్తదని అందరు ఆశపడ్తంద్రు. పెద్దవూర్లె పెరిగిందన్నట్టేగని సూడసక్కనిపిల్ల. చెప్పిన మాటింటది. పెట్టుపోతలకాడ యాడికో ఓకాడికి మా అక్క మా ఒప్పుకుంటది!" అంటూ వ్యవహారాన్ని చక్కదిద్దబోయింది గంగవ్వ.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Geluchukunna+Jeevitham**

* * *